# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శనివారం
హైదరాబాద్
22.03.2025

సంపుటి : 15  సంచిక: 193
పేజీలు: 8  వెల: రూ.5

@ChattamTV


## రేపు ఉప్పల్‌లో ఎస్ఆర్‌హెచ్, ఆర్ఆర్ మధ్య మ్యాచ్

మార్చి 22 నుంచి ఐపీఎల్ 2025 ప్రారంభం కానున్న వేళ రాచకొండ పోలీసులు అప్రమత్తమయ్యారు. మార్చి 23న ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగే మ్యాచ్‌కు ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. మొత్తంగా 2700 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉప్పల్ స్టేడియంలో 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్టేడియంలోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏసీపీ సారథ్యంలో భద్రతను పర్యవేక్షించనున్నారు. మరోవైపు, స్టేడియం ఎంట్రన్స్ వద్ద స్నిపర్ డాగ్స్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టనున్నారు. క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు వచ్చే మహిళల కోసం మహిళా భద్రతా విభాగం బృందాలను ఏర్పాటు చేశారు. అభిమానుల కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి వాటర్ బాటిల్స్, ల్యాప్‌టాప్, అగ్గిపెట్టెలు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించినట్లు పోలీసులు తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్ ఉన్న రోజుల్లో నగరంలో అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు నడవనున్నాయి.

## మోదీ పర్యటనకు రూ.258 కోట్ల ఖర్చు

- రెండేళ్లలో 38 విదేశీ పర్యటనలు చేపట్టిన ప్రధాని
- 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకూ పర్యటనలు
- రాజ్యసభలో ఖర్గే అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ సమాధానం
- మే 2022లో నేపాల్‌లో పర్యటించిన ఖర్చు రూ.80 లక్షలు తక్కువదని వెల్లడి



**చట్టం, ఢిల్లీ:** ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు అయిన ఖర్చు వివరాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. 2022 నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపింది. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు ప్రకటించింది. గత మూడేళ్లలో విదేశీ పర్యటనలకు మోదీ వెళ్లినప్పుడు వివిధ ఏర్పాట్ల కోసం అక్కడి దౌత్య కార్యాలయాలు ఎంత ఖర్చు చేశాయో వెల్లడించాలని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఖర్గే ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపారు. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు. 202224 మధ్య ప్రధాని మోదీ అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, నేపాల్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానాలో పర్యటించారు.

**జర్మనీతో ప్రారంభం..**

2022 మేలో ప్రధాని తన విదేశీ పర్యటనను జర్మనీతో ప్రారంభించారు. 2024 డిసెంబర్‌లో కువైట్‌తో తన పర్యటనలు ముగిశాయి. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబరులో మోదీ అమెరికా వెళ్లినప్పుడు రూ.15.33 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ఇక మే 2022లో ప్రధాని నేపాల్ పర్యటనకు రూ.80 లక్షలు, మే 2023లో జపాన్ పర్యటనకు రూ.17.19 కోట్లు ఖర్చైనట్లు వివరించింది. ఇక 2014కి ముందు అప్పటి ప్రధానులు చేసిన విదేశీ పర్యటనలకు సంబంధించిన ఖర్చుల వివరాలను కూడా మంత్రి వెల్లడించారు. 2011లో అప్పటి ప్రధాని అమెరికా పర్యటనకు రూ.10.74 కోట్లు ఖర్చైనట్లు తెలిపారు. అదే ఏడాది ఫ్రాన్స్ సందర్శనకు రూ.8.33 కోట్లు, 2013లో రష్యా సందర్శనకు రూ.9.95 కోట్లు, 2013లో జర్మనీ పర్యటనకు రూ.6 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు.

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి




- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలి
- నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- స్వయంసహాయక సంఘాలకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని రిక్వెస్ట్

**చట్టం, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కోఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాల్చి

- అప్పుడే కులగణన కీలకమైన ముందడుగు అవుతుంది
- ఇప్పటికీ పోరాటం సాగుతోంది.. పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడుదాం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



**చట్టం, న్యూఢిల్లీ:** కులగణన డిమాండ్‌ను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్‌దేవ్ థోరట్‌తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. 'ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది'' అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

# దంచికొట్టిన రాళ్ల వాన

- ఉత్తర తెలంగాణను వణికించిన అకాల వర్షా లు
- పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, వడగండ్లతో కూడిన వర్షం
- అకాల వర్షా నికి పంట నష్టం.. ఎక్కువ స్థాయిలో నేలకొరిగిన వరి
- మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో వడగండ్లు
- ఈస్గాం గ్రామంలో కోళ్ల ఫారం షెడ్డు కూలి 5 వేల కోళ్లు మృతి



**చట్టం, కరీంనగర్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడగా.. సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోనే ఈ అకాల వర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో వడగండ్లు పడ్డాయి. ధర్మపురి మండలంలో ఈదురుగాలులతో కూడిన వానకురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేరేళ్ల, తుమ్మేనాల, ధర్మపురి, తిమ్మాపూర్‌తో పాటు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోనూ భారీ వర్షం పడింది. భారీ వర్షాలు పడటంతో రైతులకు కొంతమేర నష్టం కలిగింది. తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. మూడు రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వర్షాల కారణంగా.. వేడి తీవ్రతతో పాటు వడగాలులు సైతం తగ్గే అవకాశాలు ఉన్నాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు

**మరో రెండు రోజులు..**

అయితే మరో రెండు రోజులు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలో నేడు మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల (గాలి వేగం గంటకు 40 నుంచి 50 కి.మీ)తో కూడిన వడగాళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపత్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల (గాలి వేగం గంటకు 30 నుంచి 40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదివారం కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల (గాలి వేగం గంటకు 30 నుంచి 40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.



## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**చట్టం, జగిత్యాల:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో 'సురక్షిత ప్రయాణం' అనే ప్రత్యేక కార్యక్రమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఇందులో బాగంగా బ్లాక్ స్పాట్‌స్‌ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరం అని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, వివిధ శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

## ఐపీఎల్ క్రికెట్ జాతరకు అంతా రెడీ

- నేటి నుంచి మే 25 వరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్
- ఇవాళ ఈడెన్ గార్డెన్‌లో కేకేఆర్, ఆర్సబీ ఫస్ట్ ఫైట్
- రేపు ఉప్పల్ స్టేడియంలో రాయల్‌స్‌తో హైదరాబాద్ మ్యాచ్
- 12 నగరాల్లోని స్టేడియాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు
- కొత్త కెప్టెన్లతో బరిలోకి దిగుతున్న ఐదు టీమ్స్..
- జీటీ, సీఎస్‌కే, ఎంఐ, ఆర్ఆర్, ఎస్ఆర్‌హెచ్‌లకు పాత సారథులే

**చట్టం, స్పోర్ట్స్:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత జనాదారణ కలిగిన క్రికెట్ లీగ్‌గా పేరున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ నేడు తెరలేవనుంది. మార్చి 22 నుంచి మే 25 వరకు జరిగే ఈ టోర్నమెంట్ అభిమానులకు కనువిందు చేయనుంది. పది జట్లు ఈ సీజన్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో మెగా టోర్నమెంట్ ఆరంభమవుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈసారి ఐపిఎల్ ఆరంభ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. బాలీవుడ్ స్టార్‌లు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నారు. ఐపీఎల్ పాలక మండలి, భారత క్రికెట్ బోర్డులు సంయుక్తంగా ఈ మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశాయి. సుదీర్ఘ కాలం పాటు జరిగే ఈ టోర్నమెంట్‌ను ఎలాంటి లోటు లేకుండా జరిపేందుకు బీసీసీఐ పటిష్టమైన చర్యలు చేపట్టింది. మొత్తం పది జట్లు ఐపీఎల్ బరిలో నిలిచాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌లు ఈసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నాయి. ఇప్పటి వరకు ఒక్క ఐపీఎల్ టైటిల్‌ను కూడా సాధించని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి.

**హోరాహోరీగా టోర్నీ..**

అన్ని జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు కూడా టైటిల్ సాధించాలనే పట్టుదలతో ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌కు బెంగళూరు టీమ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. కొత్త కెప్టెన్ రజత్ పటిదార్ సారథ్యంలో ఛాలెంజర్స్ ఈసారి బరిలోకి దిగుతోంది. సుదీర్ఘ కాలంగా అందరి ద్రాక్షగా ఉన్న టైటిల్‌ను ఈ సీజన్‌లో ఎలాగైనా సొంతం చేసుకోవాలని భావిస్తోంది. ఐదు సార్ల ఛాంపియన్ ముంబై కూడా ఇదే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. హార్దిక్ పాండ్య సారథ్యంలోని ముంబైను టోర్నమెంట్ ఫేవరెట్ జట్లలోఒకటిగా పరిగణిస్తున్నారు.

## పదోన్నతులు పోలీస్‌లకు మరింత బాధ్యతను పెంచుతాయి



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ని హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జిపి, మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తీవ్రంగా ఖండించారు. ఎలాంటి ధర్నా కానీ, బంధుకు పిలుపు లేకున్నా కూడా ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, కార్మికుల శ్రమ దోస్తు గత 3 నెలల నుండి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా వారి కుటుంబాలు పిడికెడు అన్నం తినకుండా చేసి ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం, ప్రజాపాలన అని చెప్పుకొని తిరిగే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అసెంబ్లీ సమావేశాల్లో వీరి సమస్యలు పరిష్కరించే విదంగా జిఓ లు తీసుకువచ్చి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వేములవాడలో అరెస్టు చేసిన కార్మికులు జిపి కార్మికుడు దుంద్రపెల్లి రవీందర్, నరేష్, మున్సిపల్ కార్మికుడు అజ్జులను అరెస్ట్ చేశారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న మీసం మహేందర్ యాదవ్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** చిన్నకోడూరు మండల కేంద్రం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో చిన్నకోడూరు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషలతో ఉండాలని, పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగదేవిని వేడుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదలు స్వికరించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చొరవతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, sc సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం



**చట్టం ఎల్లారెడ్డి:** పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఎల్లారెడ్డి మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద మొదటి రోజు పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. పరీక్ష కేంద్రాలను డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఆవంచానీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిష్ట చర్యలు తీసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బుజ్జి మహేష్‌కుమార్ తెలిపారు.

## రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం



**చట్టం, ముధోల్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ నాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతు భరోసా సన్నం వడ్లకు బోనస్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు భారీగా నిధులు కేటాయించి ప్రజలకు ఇచ్చిన హామీను నిలబెట్టుకుందన్నారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీని విజయవంతం చేసిందని పేర్కొన్నారు. అదే విధంగా సన్నం వడ్లకు బోనస్ సైతం ఇచ్చి రైతు ప్రభుత్వంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం ప్రభుత్వం రైతులను రాజు చేయడమే ధ్యేయంగా ముందుకెళుతుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా సమతా సైనిక్ దళ్ స్థాపన దినోత్సవం



**చట్టం, ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లో సమతా సైనిక్ దళ్ మహాడ్ చెరువు సత్యాగ్రహం క్రాంతి దినోత్సవం భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే చౌరస్తా నుండి నాగార్జున నగర్ బుద్ధ విహార వరకు సైనికులు కవాతు నిర్వహించారు. అనంతరం గౌతమ బుద్ధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప ధూప పూజలు చేశారు. ఈ సందర్భంగా బిఎస్ఐ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సంజయ్ బోధి కస్తూరే మాట్లాడుతూ భారతీయ బౌద్ధ మహాసభ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. గతంలో జిల్లాలో భారతీయ బౌద్ధ మహాసభలో పనిచేసే కార్యకర్తల సంఖ్య చాలా తక్కువగా ఉండేదన్నారు. ప్రస్తుతం మహిళలు పురుషులు వేల సంఖ్యలో ఉండడం బాధ్యుల పనితనానికి నిదర్శనం అన్నారు. ఇలాగే కార్యక్రమాలను ఉత్సాహంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. యువత సమతా సైనిక దళ్ మహాడ్ చెరువు సత్యాగ్రహం చరిత్రను విధిగా చదివి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు ప్రభాకర్ గడ్వాలే, కార్య అధ్యక్షులు ఎస్ఎస్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారే, ఉపాసకులు అడ్వకేట్ శంకర్ గడ్వలే, దేవిదాస్ హోస్డే, గంగాధర్ దగ్డే, గంగాధర్ చందనే, నిజామాబాద్ జిల్లా బిఎస్ఐ అధ్యక్షుడు డిఎల్ మాల, జగిత్యాల జిల్లా బిఎస్ఐ అధ్యక్షులు కే. శంకర్, ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బారావు వాగ్మారే, జిల్లా కార్యవర్గ సభ్యులు శృంగార గంగాధర్, ఉపాసకులు, ఉపాసికులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి

- **హెచ్ సి యూ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలి**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ ఉద్యమాలకు ఊపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీలలో వైస్ చాన్స్‌లర్, రిజిస్టర్ నిరంకుశ వైఖరితో ఒక సర్కులర్ విడుదల చేయడం జరిగింది. ఉస్మానియా విద్యార్థులు గొంతులు నొక్కడానికే ఈ సర్కిల్ తీసుకురావడం జరిగింది. పోరాటాలకు పుట్టినిల్లు అయిన ఉస్మానియాలో ఉద్యమాలను నిలిపివేయడం కోసం ప్రభుత్వం కుట్రలు పన్నుతుంది, ఉస్మానియా యూనివర్సిటీ ఎప్పుడు దిక్కు వారసత్వ ఉద్యమమే వందేమాతరం ఉద్యమం నుండి గత ప్రభుత్వం నియంత్రణ పాలన వరకు ముందుండి కొట్లాడిన విద్యార్థులు పోరాటాలను అణిచివేయడం ఎవరి తరం కాదు. ఉస్మానియా యూనివర్సిటీలలో అనేక సమస్యలతో విద్యార్థులు చదువుతున్నారు. మెస్ బకాయిలు స్కాలర్షిప్స్, హాస్టల్ రిపేర్లు, పెండింగ్లో ఫెలోషిప్స్ ఉన్నాయి. రెగ్యులర్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెల్ ఫైనాన్స్ కోర్స్ పేరుతో వేలాది రూపాయలు తీసుకుంటున్నారు. వీటి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న విద్యార్థుల గొంతు నొక్కడం ఈ సర్క్యులర్ అని మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం ఏర్పడి యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారు కావున ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని అణిచివేయడం కోసం మేధావులకు నిలువైన యూనివర్సిటీలలో ఇలాంటి సర్క్యులర్ తీసుకురావడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీ తీసుకొచ్చిన సర్కిలర్ ను వెనక్కి తీసుకోవాలి అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలలో ఉన్న భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడం సిగ్గుచేటు. దేశంలో ఎంతోమందికి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడం కోసం సెంట్రల్ యూనివర్సిటీలో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. చదువుకు నిలయమైన యూనివర్సిటి భూములను డబ్బుల కోసం వేలం వేయడం సిగ్గుచేటు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భూములను వేలం వేయడం ఆపివేయాలి. అదేవిధంగా సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దిగంబర్, పృథ్వీరాజ్, హరి ఓం, కపిల్, రాకేష్, కార్తీక్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అడుగడుగునా అన్యాయమే!

- **మత్స్యకారులను విస్మరించి సరిపడ బడ్జెట్ కేటాయించని రేవంత్ రెడ్డి!**
- **ముదిరాజులను బిసి ఏలో చేర్చడం ఏమైంది రేవంత్ రెడ్డి?**



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** మత్స్య శాఖకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను విస్మరించడమేనని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మత్స్యకారులకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడంతో శుక్రవారం నాడు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో ముదిరాజులు ప్రభుత్వంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రేవంత్ రెడ్డి ముదిరాజులను చిన్నచూపు చూస్తున్నాడని, బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన నేటికి హామీ నెరవేర్చలేదని అది పోగా నేటి బడ్జెట్లో సరైన బడ్జెట్ కేటాయించకపోవడం మత్స్యకారుల పైన రేవంత్ రెడ్డికి ఏ పార్టీ చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల్ని ఇస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ యొక్క పథకాన్ని తీసేసి ముదిరాజులకు అన్యాయం చేసిందని ముదిరాజులు కేవలం ఓట్లు వేయడానికే పనికి వస్తారా రేవంత్ రెడ్డి ఇప్పటికైనా హామీ నెరవేర్చకుంటే మీకు నీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ముదిరాజులు కనపడలేదా అని ఆగస్టు 15 లోపు ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానన్న హామీ ఏమైంది అని రేవంత్ రెడ్డి నీ మాటలు అన్నీ గాలి మాటలేనా అని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మేడికాయల వెంకటేశం, తోట్ల పరిసరాములు, పడిగే ప్రశాంత్ ఇట్టబోయిన శ్రీనివాస్, పెండెల బాలయ్య, టైగర్ సత్తి, శిలాపురం రాజు, సోషల్ మీడియా కన్వీనర్ సుతారి రాజు, యాట రాజేష్, సిద్ధరబోయిన శ్రీనివాస్, నాగరాజు, కొంతం శ్రావణ్, పడిగె లింగం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుణ్ నెక్స్ట్ జెన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథులుగా హాజరైన అరుణోదయ విమలక్క**
- **బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ**




**చట్టం, హయత్ నగర్ :** దేశ సంస్కృతి, సంప్రదాయాలకు విఘాతం కలగకుండా అద్భుతమైన విద్యను అందిస్తున్న పాఠశాలలు దేవాలయాలతో సమానమని అరుణోదయ విమలక్క అన్నారు. గురువారం హయత్ నగర్ లోని ఎస్వీఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వరుణ్ నెక్స్ట్ జెన్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణతో కలిసి అరుణోదయ విమలక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను స్త్రీ, పురుషులు అని భేదం లేకుండా పెంచాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. గురువుల పట్ల సత్ప్రవర్తనను కల్లి ఉండాలని విద్యార్థులకు సూచించారు. తమ పిల్లల ముందు తల్లిదండ్రులు గురువుల గురించి మంచిగా మాట్లాడాలని, దీనితో గురువుల పట్ల పిల్లలలో గౌరవం పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విమలక్క అమ్మపై ఒక అద్భుతమైన పాట పాడారు. అందరు ఆమెను ఎంతగానో ప్రశంసించారు. బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జ సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు అంతా నేటి బాలల చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాలని సూచించారు. వరుణ్ మోడల్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దుతూ హయత్ నగర్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఒక ఉత్తమ పాఠశాలగా మంచి పేరు తెచ్చుకున్నదన్నారు. సత్యం టెక్నో హైస్కూల్ ప్రిన్సిపల్ అరవింద్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసై మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని, తల్లిదండ్రుల పిల్లలను నిరంతరం పర్యవేక్షించి సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలందరికీ బంధుత్వాలు సాంప్రదాయాలు కుటుంబ విలువల గురించి తరచూ చెప్తూ ఉండాలని, అది తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. స్కూల్ డైరెక్టర్ జెల్లా వెంకటేష్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన మాత్రమే కాకుండా ఇతర యాక్టివిటీస్ తో పాటు నైతిక విలువలు నేర్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలబడుతున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ సౌజన్య రెడ్డి, పాఠశాల టీచర్లు, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలం లాబ్ది గ్రామంలో ఉదయం జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల బైంసా ఏ ఎస్ పి అవినాష్‌కుమార్ ఆదేశాల మేరకు ఉదయం గ్రామంలో సామాజిక అవగాహనపై కార్యక్రమం చేపట్టగా అంతకుముందు గ్రామంలో కొన్ని వాహనాలు తనిఖీ చేపట్టగా 48 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు పట్టుకొని వాటికి ఎటువంటి సరైన పత్రాలు లేని వాటికి జరిమాన విధించి వదిలేశారు. ఇకముందు వాహనాలకు సరైన దృపత్రాలు లేనిచో నేరుగా వారికి జైలు శిక్ష కచ్చితంగా ఉంటుందని పోలీసులు తెలిపారు. సీఐ మల్లేష్ నేతృత్వంలో గ్రామంలో సామాజిక అవగాహన కార్యక్రమం చేపట్టగా గ్రామంలో ఉన్న ద్విచక్ర పలు వాహనాలు కలిగి ఉన్నవారు ప్రతి ఒక్కరు ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించి అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మీ గ్రామానికి 7 కిలోమీటర్ల మేర దూరాన ఉన్న మహారాష్ట్ర ప్రాంతం ఇక్కడ ఎప్పుడైనా చోరీలు జరగవచ్చని ఎవరైనా గుర్తు తెలియని వారు వస్తే అప్రమత్తంగా ఉండాలని వారిని పట్టుకుని నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. నేరాల నియంత్రణ కోసమే గ్రామంలో సిసి కెమెరాలు అమర్చి గ్రామము అంతా ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడకుండా ఉంటుందని ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర ఎస్సై గణేష్, ముధోల్ ఎస్సై సంజు తాను, ఎస్ఐ శ్రీనివాస్, ట్రైనింగ్ ఎస్సైలు మొత్తం 30 మంది భద్రత పోలీసు సిబ్బంది గ్రామస్తులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ పై ప్రత్యేక దృష్టి



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** రేపటి నుండి ప్రారంభం అవనున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లని కొంతమంది వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై మోమిన్ పెట్ సీఐ జి వెంకట్ ప్రత్యేక దృష్టి సారించి మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల పరిధిలో సాధారణ దుస్తులులో ఉన్న పోలీస్ వారిచే స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేస్తున్నారని బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్, స్పెషల్ టీం లా సహకారంతో గుర్తించి ఇట్టి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్ యాప్లని వినియోగిస్తున్నారని, ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై కేసుల నమోదు అయినాయని, అదేవిధంగా ఇట్టి బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని చెప్పడం జరిగింది. ఇట్టి బెట్టింగ్ కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిసినట్టయితే 100 నెంబర్ కి గాని ,సి ఐ మోమిన్ పేట్ 8712670036 నెంబర్ కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడును.

## గుండెపోటుతో ఒకరు మృతి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలం ఓని గ్రామంలో శుక్రవారం ఒకరు గుండెపోటుతో మృతి చెందారు. గొట్టుముక్కల సాయి (28) కి హఠాత్తుగా వేగమున ఛాతిలో నొప్పి ఉన్నదని కుటుంబీకులకు తెలుపగా పక్కనున్న బంధువులు అంబులెన్స్ లో మెరుగైన చికిత్స నిమిత్తం బైంసాకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే సాయి ఆస్పత్రికి చేరకుండా మృతి చెందినట్లు అంబులె సిబ్బంది నిర్ధారించారు. ఈ నేపథ్యంలో కుటుంబీకుల వివరాల ప్రకారం గొట్టుముక్కల సాయికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. తల్లి భూమాబాయి కీర్తిశేషులు తండ్రి దేవన్న ఇటీవలే గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సాయి మరణంతో బంధువుల్లో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సాయి మరణం పట్ల ప్రతి ఒక్కరు కన్నీటి పర్వతమై శోకసముద్రంలో మునిగారు గ్రామస్తులు వారి స్నేహితులు తమ జ్ఞాపకాలను నెమరువేస్తూ కొందరు వారి మరణ వార్త విని ఊహించుకొని రీతిలో ఎందుకు జరిగింది మంచి వ్యక్తికి మరణం ఇలా వచ్చిందని ఎవరు నమ్మలేక పోయారు దీనితో గ్రామంలో విషాదం నెలకొంది.

## మోస్రా లో సిసి రోడ్లకు భూమి పూజ



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా మండల కేంద్రంలో శుక్రవారం సిసి రోడ్లకు ఎన్ఆర్ఈజీఎస్ 25లక్షల, నిధులతోమండల తహసిల్దార్ మారుతి, ఎంపీడీవో కే.శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి భూమి పూజ చేశారు. మండల తహసిల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ సి సి రోడ్లకు వీడిసి గ్రామస్తుల సమ్మతితో తీర్మానం చేయడం జరిగిందని తహసిల్దార్ ఎంపీడీవో తెలియచేశారు. ఈ సిసి రోడ్డును కాంట్రాక్టర్ బిల్ల రాజశేఖర్ రెడ్డి చేపడుతున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ బిల్లా పోతారెడ్డి, యూత్ అధ్యక్షుడు ఇంతియాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులుబొజ్జ శ్రీనివాస్ గౌడ్, పెద్దంగారి సతీష్‌రెడ్డి, సంగం సాయిలు, నూలు సాయిలు, షరీఫ్, సొసైటీ డైరెక్టర్ మల్లారం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు విశ్వనాథం గుప్తా, పసుల లింగారెడ్డి, వీరన్న, సొసైటీ డైరెక్టర్ నాగిరెడ్డి, టి నర్సారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన వర్ని ఎస్ఐ



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఉమ్మడి మండలాల ఎస్సై కోకల రమేష్ విజిట్ చేశారు. పరీక్ష హాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలియజేశారు.

## గుండెపోటుతో డాక్టర్ శ్రీకాంత్ మృతి



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండలం కేంద్రానికి చెందిన బొద్దుల శ్రీకాంత్(33) శుక్రవారం తెల్లవారు జామున, గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలియచేశారు. శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విధులను నిర్వర్తిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలియచేశారు. మృతిచెందిన శ్రీకాంత్ కు గత సంవత్సరం పెళ్లి కావడం జరిగింది. గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

చటం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
22.03.2025


# భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ చేసిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

- ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి
- క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలి




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో బాగంగా తానికి చేయటం జరిగింది.జిల్లా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది యొక్క డ్రిల్ సమీక్షించారు మరియు ప్రతి శనివారం జరిగే డ్రిల్ పరేడ్ లో పాల్గొనాలని తెలిపారు. సిబ్బంది యొక్క జనరల్ కిట్ లో ఉండే వస్తువుల వివరాలు, వాటి యొక్క ఉపయోగాలు సిబ్బందికి వివరించారు. వాటిని భద్ర పరిచే విదానాన్ని పరిశీలించటం జరిగింది. వెనువెంటనే పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రభుత్వ వాహన లను మరియు వాటి రికార్డ్స్ ను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. నారి శక్తి ప్రోగ్రాంలో పాల్గొంటున్న మహిళా కానిస్టేబుల్లను ప్రోగ్రాంలో చేసే విడుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారు వెళ్తున్న పాఠశాల గురుంచి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారికి తగిన సూచనలు చేశారు. నారి శక్తి లో పాల్గొనే సిబ్బంది బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఎస్పి వెంట అవినాష్ కుమార్, సి.ఐ నైలు గోపినాథ్, ఎస్.ఐ లు రవీందర్, భాస్కరా చారి మరియు ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ స్టేషన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పది పరీక్షలకు కేంద్రాలకు ఎస్పీ ఆకస్మిక తనిఖీలు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు తేది: 21.03.2025 నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో గల పరీక్ష కేంద్రం జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను, పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు, అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ 2023 అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగింది అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అవినాష్ కుమార్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**చట్టం ఆర్మూర్:** నేడు ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలలో భాగంగా తొలి రోజునే జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. అనంతరం పెర్కిట్లోని ప్రభుత్వ పాఠశాలలో గల ఏఐ ల్యాబ్ లో, మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్ లో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల పివిఆర్ భవన్ లో శుక్రవారం రోజు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని, ఆలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపేట్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్త నమూనాలు సేకరణ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం చేపూరు గ్రామ శివారులో గల ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులకు బోధకాలు నిర్ధారణ పరీక్షలు గురువారం రోజు రాత్రి 12:30 గంటలకు నిర్వహించినట్లు వైద్యశాఖ అధికారులు హెచ్ఈఓ రవి తెలిపారు. బోధకాలు వ్యాధిని గుర్తించడానికి నైట్ బ్లడ్ సర్వే రక్త నమూనాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయి, ల్యాబ్ టెక్నీషియన్ మజీద్, ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, గణేష్, ఆశ కార్యకర్త మంజుల పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆర్మూర్ ఎంఈఓ పింజ రాజా గంగారం, ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్ మండలంలో మొత్తం 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1725 మంది విద్యార్థులకు గాను 1723 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ కార్మికుల డిమాండ్లు తక్షణం పరిష్కరించాలి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. శ్రీను నాయక్ శుక్రవారం బూర్గుల గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి, కార్మికుల సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ఆ తర్వాత, మండల ఏపీఓ అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో పొందుపరిచిన విషయాలు ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలి.ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులోకి తేవాలి.తాగునీటి సౌకర్యం కల్పించాలి. మెడికల్ కిట్ను అందించాలి.పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచాలి.కనీస వేతనాన్ని ₹300 నుంచి ₹800కు పెంచాలి.మెజర్మెంట్ లేకుండా పని కల్పించాలి.కొత్తగా దరఖాస్తు చేసిన వారికి జాబ్ కార్డులు మంజూరు చేసి, తక్షణమే ఉపాధి కల్పించాలి.ఈ డిమాండ్లపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని శ్రీను నాయక్ హెచ్చరించారు.

**ఏపీఓ అరుణ అధికారుల స్పందన.**

వినతిపత్రాన్ని స్వీకరించిన ఏపీఓ అరుణ వెంటనే స్పందించారు. రేపటి నుంచే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో లాలయ్య, పెంటయ్య, అంజయ్య, కృష్ణయ్య, యాదమ్మ, అలివేలు, పవన్, యాదయ్య తదితర ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల కోసమే సహకార సంఘం పనిచేస్తుంది : సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్

- రైతుల కోసమే సహకార సంఘం పనిచేస్తుంది: సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్
- 31 లోపు వన్ టైంతో ఎల్ టి రుణం చెల్లించుకొని సద్వినియోగం పరుచుకోండి: విండో కార్యదర్శి



**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఎరువులు పనిముట్లు అందించాలని వ్యవసాయ రైతులు డిమాండ్ చేశారు. మద్నూర్ సింగిల్ విండో 56వ మహాజనసభ శుక్రవారం సంఘ భవనంలో సంఘం చైర్మన్ శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సభలో మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ.. వచ్చే వానాకాలం పంట సాగు కోసం రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో అందించడానికి సిద్ధంగా ఉంచాలని సూచించారు. సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ.. వ్యవసాయ రైతుల అవసరాల కోసమే సహకార సంఘం పనిచేస్తుందని, రైతులకు అవసరమయ్యే విత్తనాలు ఎరువులు, సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంఘం కార్యదర్శి జె బాబురావు పటేల్ మాట్లాడుతూ.. ఎల్ టి రుణాలు పొందిన వ్యవసాయదారులు వన్ టైంతో చెల్లించుకునే అవకాశాన్ని రుణ రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని, మహాజనసభలో తెలియజేశారు. సభలో కార్యదర్శి ఆదాయం ఖర్చుల వివరాలు చదివి రైతులకు వినిపించారు. మహాజనసభ సదాసీదాగా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు వ్యవసాయ రెతులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.


## మళ్లీ ఏనుగు వర్సెస్ పోచారం..



- కలెక్టరేట్ కు తరలి వచ్చిన ఏనుగు వర్గీయులు..
- బగ్గు మంటున్న విభేదాలు..

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఉమ్మడి నిజాంబాద్ రాజకీయ సీనియర్ నేతల మధ్య మళ్లీ విభేదాలు బగ్గు మంటున్నాయి. వివరాలకు వెళ్తే.. తన అనుచరులకు కాంట్రాక్ట్ పనులను అప్పగిస్తూ గ్రామాల నుంచి వచ్చే ప్రతిపాదనలను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పట్టించుకోవడం లేదని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు పెద్ద సంఖ్యలో నిజామాబాద్ కు కలెక్టరేట్ కు రవీందర్ రెడ్డి వర్గీయులు తరలిరావడంతో వీరి మధ్య మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ప్రధాన గేటు వద్దే ఏనుగు వర్గీయులను అడ్డుకొని లోనికి రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. తమను లోనికి ఎందుకు అనుమతించలేదు అంటూ పోలీసులతో వాగ్వావాదానికి దిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గేట్ వద్దకు వచ్చి ఫిర్యాదును స్వీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా కాంటాక్ట్ పనులు అప్పగించడం పై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బాన్స్వాడ నియోజకవర్గం నుంచి సుమారు 150 వాహనాల్లో 500 మందికిపై గా కలెక్టరేట్ కు తరలిరావడంతో ఉద్రికత్త నెలకొంది.

## మొదటి రోజు పది పరీక్షలకు 100 శాతం హాజరు



**చట్టం ఎల్లారెడ్డి:** మొదటిరోజు 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు వంద శాతం హాజరైనట్లు మండల విద్యాధికారి ఏ వెంకటేశం తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 238, మోడల్ స్కూల్ 216 రెసిడెన్షియల్ స్కూల్ 249 విద్యార్థులు హాజరైనారని మొత్తం పదవ తరగతి పరీక్షలో 703 విద్యార్థులకు గాను 703 హాజరయ్యారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఏ వెంకటేశం తెలిపారు. అలాగే ఈరోజు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేయడం జరిగిందనీ తెలియజేశారు..

## తై బజారుకు వేలం పాటతో ఆదాయం



**చట్టం, బీబీపేట్ :** బీబీపేట్ మండల కేంద్రంలోని రోజువారి సంత ,వారాంతపు సంత ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆదాయం సమకూర్చే లక్ష్యంతో పంచాయతీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో తైబజార్ వసూలుకు వేలం పాట నిర్వహించి ఆదాయాన్ని రాబట్టారు. వేలం పాటలో ఎనిమిది మంది డిపాజిట్ సొమ్ము చెల్లించి పోటీ పడగా వారాంతపు సంత కోసం 3 లక్షల 33 వేల రూపాయలు, రోజువారి సంత కోసం 2 లక్షల 3 వేలకు పాట పాడి ఒకరు దక్కించుకున్నారు. కాగా ఈ సారి ఆశించిన దానికన్నా ఎక్కువ పాట పాడి పంచాయతీకి ఆదాయం సంతృప్తికరంగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పంచాయతీ కార్యదర్శి గూడ రమేష్, కారొబార్ గాండ్ల సిద్ధరాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, బీజేపీ నాయకులు బి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిక్ జైన్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లాలో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లాలోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు, జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సెంట్ అనంతోనీ (Anthoniy's) హై స్కూల్, సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజరయ్యారని,60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్ , విద్యుత్తు,వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జిలు, సంబధిత అధికారులు ఉన్నారు.

## వేరువేరు సంఘటనలో ఇద్దరిని కాపాడిన పోలీసులు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పుణ్య నది గోదావరిలో వేరువేరు సంఘటనలు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడుతుండగా బాసర పోలీసులు విధి నిర్వహణలో భాగంగా కాపాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలపల్లి సంపత్ నిజాంబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన అదేవిధంగా కొమ్ము సుమలత భూపాల్ పెల్లి గ్రామం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు వేరువేరు సంఘటనలు గోదావరి నది వంతెన పైనుండి ఆత్మహత్యకు పాల్పడుతుండగా స్థానికుల సమాచారం మెరుపు బాసర పోలీసులు ఉటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు చరవని ద్వారా సమాచారాన్ని చేరదీసి పంపించడం జరిగింది. దీనితో గ్రామస్తులు ఆలయానికి వచ్చే భక్తులు బాసర పోలీసులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసర ఎస్సై గణేష్ భూషణ్ దీపాలి వెంకటరమణ వీర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## అకాల వర్షం అపార నష్టం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని తానురు, భైంసా, ముధోల్, బాసర, లోకేశ్వరం, కుంటాల, కుబీర్ తదితర మండలాల్లో గురువారం రాత్రి దినోత్సవ గాలివాన రావడంతో పంటలు నేలకొరగాయి మక్కా పంటతో పాటు సజ్జ తదితర పంటలు నేల కొరకడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్ట కష్టాలు పడి ఆరుగాలు కష్టపడి పండించిన రైతు పంటను ప్రకృతి సహకరించక అనుకోకుండా దినోత్సవమైన గాలితోపాటు వర్షం రావడంతో పంటలన్నీ నేలకొరిగి దెబ్బతిన్నాయి ఈ నేపథ్యంలో రైతే రాజు అని చెందగా భారత దేశంలో రైతులు పంటలు పండించుకుంటే ఈరోజు మనం ధాన్యాన్ని కొనుగోలు చేసేవారు కామని అందరికీ తెలుసు రైతుకు ఇన్ని కష్టాలు ఉన్న కానీ వారు పండించిన పంటకు ఎంత దిగుబడి వచ్చినా అనుకూలమైన ధర పలకకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. దీనికి బదులు ప్రకృతి సహకరించకపోవడంతో ఇంకా దిగులు చెంది కన్నీటి పర్యంతమయ్యారు. రైతులు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడెక్కడ అయితే పంట నష్టం జరిగిందో గమనించి నష్టపరిహారాన్ని చెల్లించాలని రైతులు తమ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## నీటి సదుపాయం ఏర్పాటు చేస్తా



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ లో గల పీవీఆర్ భవన్ లో శుక్రవారం రోజు పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు బి .సాయికృష్ణా రెడ్డి, అద్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని, కలిసి సిద్ధుల గుట్ట ఆలయం, పిరమిడ్ వద్దకు వచ్చే భక్తుల సౌకర్యర్థం నీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వాటర్ ట్యాంక్ పైప్ లైన్ కొరకు నిధులను మంజూరు చెపిస్తామని సిద్ధుల గుట్ట అభివృద్ధికి పిరమిడ్ సొసైటీకి నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, గౌరవ జిల్లా కమిటి సభ్యులు మల్లారం సాయి నాథ్ యాదవ్, సబ్బ సుదర్శన్, ఆర్మూర్ రాజు, ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిలే దీక్షకు మద్దతు తెలిపిన జయరాజ్ మాదిగ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని శుక్రవారం నాడు రిలే దీక్ష చెప్పడం జరిగింది. తెలంగాణలో ఇదివరకే వర్గికరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపగా, కర్ణాటక రాష్ట్రం ప్రభుత్వం కూడా అమోదం తెలపాలాని కర్ణాటకలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షులు జయరాజ్ మాదిగ, దీక్ష వద్దకు వెళ్లి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసప్ప గారి ఆధ్వర్యంలో దీక్షకు మద్దతు తెలపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో పాటు అలాగే ఆంధ్రప్రదేశ్లో వర్గీకరణ అమలు చేస్తున్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## వాడి ఓన్నజీపేట గ్రామాల్లో వడగళ్ల వాన వరి, మామిడి పంటలకు నష్టం



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలంలోని వాడి ఓన్నజీపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానకు చేతికొచ్చిన వరి ,మామిడి పంట పూర్తిగా నష్టపోయామని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. 20 నిమిషాల పాటు కురిసిన ఈ వర్షంతో మామిడి కాయలు పూర్తిగా నేలరాలయని, వడ్లు సైతం పొలాల్లో రాలిపోయాయని ,రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మరో 15 రోజుల్లో వరి పంట కోతకు వస్తుందని దీంతో అడగండ్ల వాన పడి నష్టం మిగిల్చిందని రైతులు వాపోయారు. వాడి గ్రామంలో ఎస్సీ కాలనీలో గాలి టుమారో వడగళ్ల వానతో చెట్లు విరిగిపోయాయి.

## చలివేంద్రాల ఏర్పాటు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు చలివేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా పట్టణ ప్రజల సౌకర్యార్థం కొత్త బస్టాండ్, మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ బస్టాండ్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి బోనాలు ఎత్తిన మహిళలు



**చట్టం ధర్పల్లి :** ధర్పల్లి మండలంలోని గ్రామ శివారులో గల పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం వేడుకలు గురువారం జరిగిన నేపథ్యంలో, శుక్రవారం సాయంత్రం పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ కుటుంబంలో మహిళలు ఇంటి కోక్క బోనాన్ని ఎత్తి స్థానిక హనుమాన్ ఆలయానికి వచ్చి, మేళా తాళాలు డప్పు చెప్పులతో కాలినడకన అమ్మవారి ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఆలయ వార్షికోత్సవం జరిగిన మరుసటి రోజు అమ్మవారికి బోనాలు ఎత్తే ఆనవాయితీ ఉందని ప్రతి ఏటా బోనాల పండుగను మహిళలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ముదిరాజ్ సంఘ సభ్యులు ఆలయ నిర్వాహకులు తెలిపారు .

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలం లోని రేకులపల్లి డిబితాండాలో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ పరిశీలించారు. పనిచేసే కూలీలకు మంచినీటి సౌకర్యాన్ని అందించాలనరు. ఈజీఎస్ కింద నిర్మిస్తున్న పశువుల షెడ్డు ను ,డిబితాండాలోని అంగన్వాడీ కేంద్రంలోని మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ కింద రైతుల కోసం పశువుల షెడ్లు, కోళ్ల ఫామ్ లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎల్లారెడ్డి డీఎస్పీ....



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం పరీక్షా కేంద్రాలను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సందర్శించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిర్వహణను సమీక్షిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పరీక్షా హాలులో భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణాన్ని స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిష్పక్షపాతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు డీఎస్పీతో పాటు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రవీంద్ర నాయక్ (ఎస్సై) మహేష్, పోలీసు సిబ్బంది కూడా పర్యటించి పరీక్షా కేంద్రాల పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పూర్తి భద్రత కల్పించామని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, పరీక్షా హాలులో విద్యార్థులకు ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** 21వ తేదీ నుంచి ప్రారంభం అయిన పదవ తరగతి బోర్డు పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్, సోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. మొదటి రోజు పదవ తరగతి పరీక్షలో మొత్తం 9122 విద్యార్థులు పరీక్షలు రాయగా 915 మంది పరీక్షలు రాశారు ఏడుగురు గైర్హాజరు అయినట్లు విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు, జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావ్, అధికారులు పరమేశ్వర్, తహసీల్దార్ మల్లేష్, రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆశాలకు ప్రభుత్వం రూ.18,000/లు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి..

- **ఆశాలకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను అమలు చేయాలి**
- **24న చలో హైదరాబాద్ కు ఆశాలు**




**చట్టం ఇందల్వాయి :** ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18,000/లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశాలకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను అమలు కోసం మార్చి 24న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు బోడికే స్వప్న అన్నారు. శుక్రవారం ఇందల్ వాయి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేసిన సందర్భంగా 09102023 హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని, వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ నిచ్చిందని, 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిశెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారని కాని ఇంతవరకు హామీ నేరవేరలేదన్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో నిరంతరం అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ సమావేశాలలో ఆశలకు ఫిక్స్డ్ వేతనం 18000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్తానని స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. సర్కులర్ జారీ చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ప్రభుత్వం వెంటనే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశా కార్యకర్తలు సునితా, లత, రేణుకా, ఉపేంద్ర, సురేఖ, జ్యోతి ప్రమీల ప్రియాంక నిర్మలా, పి రేణుకా తదితరులు పాల్గొన్నారు..

## అవిశ్రాంత కృషికి గుర్తింపు



**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టూడెంట్ యాక్టివిటీస్ ప్రారంభోత్సవం సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన అవిశ్రాంత కృషికి గుర్తింపుగా ఆర్జీయూకేటీలోని స్టూడెంట్ యాక్టివిటీస్ సెంటర్‌కు ప్రముఖ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టారు. ఈ కేంద్రాన్ని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇట్యాల పురుషోత్తం, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, ఎవో రణధీర్ సాగి, వివిధ విభాగాల డీన్‌లు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం, పాఠ్యేతర కార్యకలాపాలను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా ఇట్యాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థికేంద్రీకృత చొరవల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సమగ్ర విద్యా అనుభవాన్ని అందించడంలో విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ వైస్ చైర్మన్ కు తన మద్దతు, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక శక్తివంతమైన క్యాంపస్ సంస్కృతిని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టూడెంట్ యాక్టివిటీస్ సెంటర్ అత్యాధునిక సౌకర్యాలతో అమర్చబడి విద్యార్థుల కార్యకలాపాలు, క్లబ్బులు, సంస్థలకు కేంద్రంగా పనిచేస్తుంది. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ అభివృద్ధి, సమాజ సేవను ప్రోత్సహించడం ఈ కేంద్రం లక్ష్యం అని పేర్కొన్నారు.


## అర్హులైన దివ్యాంగులకు యూ డి ఐ డి కార్డులు అందజేయాలి



- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** అర్హులైన దివ్యాంగులకు యు డి ఐ డి కార్డులు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో UDID కార్డుల జారీపై మార్గదర్శకాలు, దివ్యాంగుల సమస్యలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ కు బదులుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూనిక్ డిసెబిలిటీ ఐడీ (యు డి ఐ డి) నంబర్‌ను కేటాయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్చి 1, 2025 నుండి దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం డైనమిక్ వెబ్ ఎనేబుల్ సిస్టమ్‌ను రూపొందించిందని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యు డి ఐ డి కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారు, నూతనంగా యు డి ఐ డి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత UDID కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్డులు 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు అందించడం జరుగుతుందని, స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల లబ్ది, పునరావాసం, సాధికారతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

## రేషన్ షాపులో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని తహసీల్దార్ కు వినతిపత్రం .....



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు మాట్లాడుతూ ఏప్రిల్ 2020 సమయంలో దేశ ప్రజలు కరోనాతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా తినడానికి తిండి లేక ఆకలితో అల్లాడుతున్న సమయంలో ప్రజల కు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద పేద ప్రజలకు 5 ఏళ్ల నుంచి ఉచిత రేషన్ బియ్యం ఇచ్చి వారి ఆకలి తీర్చిరు దేశం లో 80 కోట్ల మంది కి ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు అలాంటిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఉంచి ప్రధాని నరేంద్ర మోడీ గారి ఫోటో రేషన్ షాపుల్లో పెట్టక పోవడం దూరదృష్ట కారణమైన చర్య బిచ్కుంద మండలంలో ఉన్న ప్రతి ఒక్క రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ గారి ఫోటో ఉంచాలి అని స్థానిక తహసీల్దార్ వేణు గోపాల్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ధన్నూర్ విటల్, ముత్యం పిరాజి,మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు మల్లికార్జున్ రాజుల,మంగ వీరేశం,మిషన్ కల్లాలి బూత్ అధ్యక్షులు పొట్టేవార్ బాలు, చిన్న దేవాడ మొగలు గొండ,రవి, పాల్గొన్నారు.

## డిసిప్లేన్ అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా కమిటీ చైర్మన్ గా ఈగ సంజీవరెడ్డి

**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ గా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయినా ఈగ సంజీవరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఒక్క ప్రకటన లో తెలిపారు. ఈగ సంజీవరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్యా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, భూమారెడ్డి, ఉపాధ్యక్షులు భక్త వత్సలాము, ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంత్ రావ్, రాజగౌడ్, అబ్దుల్ ఒమార్ మరియు మనోజ్ కుమార్, సురేష్, రమేష్, అబ్బన్న, జావీద్, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సోనాల మండల క్రీడాకారుల స్ఫూర్తి అభినందనీయం



**చట్ట, బోథ్:** సోనాల మండల కేంద్రంలో గత 15 రోజుల నుంచి నిర్వహిస్తున్న సోనాల ప్రీమియర్ లీగ్ (SPL) ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గెలిచిన జట్లకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనాల మండల పరిధిలోని యువకులు క్రీడాకారులు కలిసి అత్యున్నత ప్రమాణాలతో ఈ లీగ్ నిర్వహించడం అభినందనీయమని, క్రీడా స్ఫూర్తితో స్నేహపూర్వక వాతావరణంలో క్రీడాకారులందరినీ ఐక్యం చేయడానికి ఈ లీగ్ ఉపయోగపడిందని తెలిపారు. ఈ మండల క్రీడాకారుల యొక్క అవసరాన్ని గుర్తించి మండల కేంద్రం చుట్టూ లేదా మండల పరిధిలో ఎక్కడైనా0ప్రభుత్వ స్థలం ఉంటే క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తామని, రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేయాలని తెలిపారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నిర్వహణ మరియు దాతలు గాజుల పోతన్న, ప్రతాప్ ప్,విజయ్, బోరె రవీందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, పలు జట్ల క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బంది లేకుండా చేయాలి..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఏరియాలో అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలో 33/11 కే.వి. అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ త్రాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, అవసర మేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, రంజాన్ పండుగ నేపథ్యంలో రోజుకు రెండుసార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 33/11 కే.వి. సబ్ స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం యు డి ఐ డి కార్డుల జారీ మార్గదర్శకాలపై సంబంధిత విభాగాల వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, దివ్యాంగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలి..

- **ఇతరులను పరీక్ష హాల్లో అనుమతించరాదు..**
- **మాల్ ప్రాక్టీస్ కి సహకరిస్తే కఠిన చర్యలు..**
- **ఎస్పీ రాజేష్ చంద్ర..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పట్టణంలోని బాయ్స్ హై స్కూల్, దోమకొండ బాయ్స్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ను సమర్థంగా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం



**చట్టం ధర్పల్లి:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారని, మండలంలోని నాలుగో కేంద్రాల్లో 516 మంది విద్యార్థులు ఉండగా పరీక్షలకు 100% హాజరయ్యారని సూచించారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో రాశారని ఇన్చార్జ్ ఎంఈఓ రమేష్ తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులు తమ హాల్ టికెట్ను వెంట తెచ్చుకోవాలని మాస్ కాపీఇంగ్క్ పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ,సీసీ కెమెరా ల నిఘా నీడలో పరీక్షలు నిర్వహిస్తున్నందున ,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి స్క్వాడ్ ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఉంటుందని, సొంత తెలివితేటలతో పరీక్షలు రాయాలని సూచించారు.

## విద్యార్థుల నీటి కోరతను తీర్చిన మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోర్గావ్ పాఠశాలలోని విద్యార్థులకు నీటి కొరత ఉండడం వలన విద్యార్థుల యొక్క బాదను అర్థం చేసుకొని పాఠశాలలో వేసవికాలం సెలవులు అయ్యే వరకు నా తరపున విద్యార్థులకు మంచి నీరు అందిస్తానని మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలల్లోని విద్యార్థి మల్లేష్ మాట్లాడుతూ ఆ పాఠశాలలో ఆయా గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు నీటి సమస్యను అర్థం చేసుకున్న మాజీ ఎంపీపీ చంద్రకాంత్ మాకు నీటి సమస్యను తీర్చడం ఆనందంగా ఉందన్నారు . మా పాఠశాల తరఫున మా విద్యార్థిని విద్యార్థుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే మినరల్ వాటర్ నీటి కొరకు ఉమ్రి కె గ్రామ మాజీ సర్పంచ్ మారుతి పటేల్ జిపి వర్కర్ ద్వారా ఈ నీరును సరఫరా చేయడం జరుగుతుంది. వారికి కూడా మా బోర్గాం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



**చట్టం. తానూర్ :** అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును 42 శాతానికి అమలుపరుస్తూ బీసీలకు బాసటగా నిలిచిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం తనూర్ మండలంలోని తరోడా గ్రామంలో గ్రామ ప్రజలు బీసీ నాయకుల సమక్షంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాగర బాయి రాజన్న. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షాన ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీ సాక్షిగా బిసి రిజర్వేషన్లను అమలు పరిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉత్తంభాలేరావ్, టక్కన్ హనుమాన్లు, బండారి పోశెట్టి, మౌలా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## చీరతో ఉరివేసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్య



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏ జోన్ రాంనగర్ ఏరియాకు చెందిన అడ్లకొండ శ్రీకాంత్ (32) తన ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోని ఆత్మహత్య తీరును పరిశీలించి కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడి తండ్రి లక్ష్మణ్ టీ.ఎస్ ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడని, తన మెడికల్ అన్ఫిట్ నిమిత్తం కోసం ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో తన భార్య, మనువరాలతో కలిసి హైదరాబాద్ కు వెళ్లారని, 21వ తేదీన మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండడంతో ఇంట్లో చూసేసరికి పైన ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, పక్కనే ఉన్న బల్లమీద సూసైడ్ నోట్లో ఈ విధంగా పేర్కొంటూ తనను ముగ్గురు వ్యక్తులు డబ్బుల విషయంలో బాగా టార్చర్ చేయడం వలన ఈ నిర్ణయం తీసుకున్నానని నన్ను క్షమించండి అంటూ రాసి ఉంది అని తెలిపారు. మృతుడు శ్రీకాంత్ (ఆలం కన్స్ట్రక్షన్ కంపెనీ) నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడని ఎస్సై పేర్కొన్నారు. తండ్రి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

## కుక్కల దాడిలో మరణించిన గొర్రెలు

- **ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేస్తా**
- **జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం వేంపేట్ గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కు చెందిన 22 గొర్రెలు ప్రమాదవ శాత్తు కుక్కల దాడిలో మరణించడం దురదుష్టకరమణి మరణించిన గొర్రెలకు సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల మేరకు నష్టం జరిగిందని మరణించిన గొర్రెలకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. యాదవులకు ఏ ఆపద వచ్చిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ్ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను సందర్శించిన తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు



**చట్టం :శంకరపట్నం :** మొలంగూర్ గ్రామంలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశం సందర్శన, కార్మికుల సమస్యలు, తెలుసుకున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, శుక్రవారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, అలాగే మెడికల్ కిట్లు, అందుబాటులో ఉంచాలని కార్మికులు కోరారు. గతంలో చేసిన పనులకు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజు కూలిని 600 రూపాయలకు పెంచాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని వడ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వేధింపులకు వివక్షతకు నిరంతరం మహిళలు గురవుతూనే ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడ్ల రాజు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రామికులు పడే ప్రదేశాల్లో శ్రమ దోపిడికి గురైతే మహిళలు పని. ప్రదేశాలలో నివాసాలలో కుటుంబాలలో కూడా శ్రమ దోపిడి ఉంటున్నదని అన్నారు. ఉపాధి హామీలో చట్టంలో ఉన్న ప్రకారం పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పోషకాహారంపై అవగాహన సదస్సు



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని వంకాయగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అంతేకాకుండా, షుగర్ బోర్డుపై అవగాహన కల్పించారు.

# బాలికా సంరక్షణకు మరిన్ని కార్యక్రమాలు

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




**చట్టం/హనుమకొండ:** సమాజంలో మార్పు కోసం బాలిక సంరక్షణకు బైక్ ర్యాలీ నిర్వహించామని, బాలికా సంరక్షణకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ వద్ద సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా జెండా ఊపి ప్రారంభించార. ఈ ర్యాలీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా అంబేద్కర్ జంక్షన్, నక్కలగుట్ట, కాళోజీ జంక్షన్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంది. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, మహిళా పోలీసులకు అభినందనలు తెలియజేశారు. బాలికా సంరక్షణ పై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలిక సంరక్షణకు సంబంధించి మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలిక సంరక్షణ కార్యక్రమాలను సమాజంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహిళా పోలీసులు మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బాలికా సంరక్షణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డెమో అశోక్ రెడ్డి ,మహిళా పోలీస్ షీ టీమ్, భరోసా ఇన్స్పెక్టర్లు సుజాత, సువర్ణ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, సిడీపీవో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, మెప్మా అధికారి రాజేష్ గౌడ్, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ కళ్యాణి, బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత విభాగం, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాలు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**చట్టం /హనుమకొండ:** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ పున్నేలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా పాఠశాల ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణ బాగుండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్లు దొంగలించిన వ్యక్తులు అరెస్ట్



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలంలో మోటర్లను దొంగలించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి వివరాలు వెల్లడించారు. శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఏ1 నిందితుడు ఎండి అఫ్రోజ్ (20) ఏ2నిందితుడు బిజిలి శ్రీను(21) ఏ 3 నిందితుడు కంపెల్లి అనిల్(19) ఈ ముగ్గురు జల్సాలకు అలవాటు పడి డబ్బులు సంపాదించడానికి శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ బావిల వద్ద పెట్టుకున్న కరెంటు మోటార్లు, వైర్లు రాత్రి వేళలో ఎవరు లేని సమయంలో దొంగిలించి వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుంటారని తెలిపారు. ఈనెల 21న వీరు దొంగిలించిన మోటర్లు బిజిలి శ్రీను ఇంటివద్ద ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ఆరు విద్యుత్ మోటార్లు, అమ్మడానికి తీసుకొని పోతున్న ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, కేశవపట్నం ఎస్ఐ కొత్తపెల్లి రవి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వర్షం పడితే ఎన్జీవోస్ కాలని బురదమయం



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలోని ఒక గల్లీలో శుక్రవారం నాడు పడ్డ వర్షానికి పూర్తిగా రోడ్లన్నీ బురదతో నిండిపోయినది. ఈ కాలనీలో ప్రతి సంవత్సరము ఎప్పుడు వర్షం పడ్డ ఇదే పరిస్థితి రోడ్డుపైకి మోరిలోని బురద మొత్తము వచ్చి వాకిట్లో నిలబడి ఉంటది దానిని దాటుకుంటూ బురద మొత్తం అంటించుకుంటూ కాలనీ వాసులు ఇంటి లోనికి పోవడము జరుగుచున్నది. దీనివలన కాలనీ వాసులకు చాలా దుర్గంధం వేదజల్లుతున్నది అని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో అడుగుపెట్టాలంటే భయం వేస్తుంది. వర్షం పడ్డప్పుడు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న కాలనీ వాసులు, దీనివలన కాలనీలో క్రిములు, కీటకాలు, దోమలు, ఈగలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు అధికారులకు, నాయకులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు అయినా ఏ ఒక్కరూ దీనిని పట్టించుకోలేదు. కాలనీవాసులకు ఎప్పుడు దీని నుండి విముక్తి కలుగుతుందో మాకు అర్థం కావడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఏ ఒక్క అధికారైనా సరే, రాజకీయ నాయకులైనా సరే పట్టించుకోని మా కాలానికి సిసి రోడ్డు, సరైన మోరి వసతులు కల్పించగలరని కోరుతున్నారు.


## పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



**చట్టం రామగుండం :** ఆత్మ విశ్వాసం, పట్టుదల, నిరంతర శ్రమ.... మనల్ని విజయ తీరాలకు చేర్చే ఆయుధాలు. ప్రతి ఒక్కరి జీవితంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకం. అలా అని ఒత్తిడికి గురి కావొద్దు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని... ప్రశ్నలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రశాంతంగా, ధైర్యంగా రాయండి. అత్యుత్తమ ఫలితాలు సాధించి... రాబోయే రోజుల్లో మీ ప్రతిభతో తెలంగాణకు మంచి పేరు తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సదా మీ విజయాన్ని ఆకాంక్షిస్తూ... పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరికి గాయాలు





**చట్టం, శంకరపట్నం:** వరంగల్ నుండి కరీంనగర్ వైపు వెళుతున్న లారీ, కేశపట్నం నుండి మక్తకు మోటార్ సైకిల్ పై వెళుతున్న షేక్ అజీమ్ (35) మరియు అతని కుమారుడు అబ్దుల్ రెహమాన్ (10) లను ఢీకొట్టింది. లారీ అతి వేగంగా వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. షేక్ అజీమ్ మరియు అతని కుమారుడు అబ్దుల్ రెహమాన్ ఇద్దరూ సంఘటనా స్థలంలోనే మరణించారు. రోడ్డు పక్కన ఉన్న మాందాడి శ్రీనివాస్ రెడ్డి (35) కి కుడి భుజం మరియు కుడి కాలుకు గాయాలయ్యాయి. స్థానికులు 108కి ఫోన్ చేశారు.సిబ్బంది (ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ గోపికృష్ణ) సంఘటనా స్థలానికి చేరుకున్నారు.క్షతగాత్రుడైన మాందాడి శ్రీనివాస్ రెడ్డికి ప్రథమ చికిత్స అందించారు. మాందాడి శ్రీనివాస్ రెడ్డిని అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వృక్షో రక్షతి రక్షితః



**(చట్టం /పరకాల):** ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా నడి కూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థుల చేత నాటకీ కరణ చేయించడం అందరినీ ఆకట్టుకున్నది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మనం ఈనాడు ఎంతో అందమైన నగరాలలో నివసిస్తున్నప్పటికీ, మానవుని తొలి నివాసాలు మాత్రం అడవులే. అలాంటి అడవులపై ఈనాటికి కూడా మానవుడు ఎంతగానో ఆధారపడి జీవిస్తున్నాడు. అడవులు మనకు మేఘాలను చల్లబరచి వర్షాన్ని వర్షాన్ని ఇస్తున్నాయని,గృహోపకరణాలకు, వంటచెరకుకు అవసరమైన కలపను అందిస్తున్నాయని,అనేక రకాలైన జంతువులకు, పక్షులకు నివాసప్రాంతాలుగా ఉంటున్నాయని,అనేక రకాలైన మూలికలు, ఔషధాలు అడవులనుండి లభిస్తున్నాయని,కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతున్నాయని,వరదలు సంభవించినపుడు, నేలకోతకు గురికాకుండా అడ్డుకుంటున్నాయని కాని, నేడు మానవుడు వివిధ అవసరాల కోసం అడవులను నరికివేయడం వలన వర్షపాతానికి, ఆహారానికి లోటు ఏర్పడడమే కాకుండా, వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని,కాబట్టి మనం మన ఇళ్ళలోను, పాఠశాలలోను, ఖాళీ ప్రదేశాలలోను చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మరియు కుడా చైర్మన్



**చట్టం / పరకాల :** కాజీపేటలోని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా లో పీఠాధిపతి ఖుస్రూ పాషా ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ కలెక్టర్ ప్రవీణ్య, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మరియు మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.


## విజయచందర్ రెడ్డిని పరామర్శించిన సిరంగి సంతోష్ కుమార్



**చట్టం /పరకాల :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకొని హనుమకొండలో వారి నివాసంలో పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, దామర మండలం బిజెపి అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, పరకాల, నడికూడ, దామెర మండలాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను కాపాడడము సామాజిక బాధ్యత

- **జలమే జీవనం జీవితము జలం లేనిదే మనం లేము**






ప్రపంచ నీటి దినోత్సవం ఐరాస జరిపే వార్షిక దినోత్సవం. దీన్ని ఏటా మార్చి 22 న జరుపుతారు. ఇది మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మంచినీటి వనరుల స్థిరమైన నిర్వహణ గురించి చెప్పేందుకు ఈ రోజును ఉపయోగిస్తారు. 1992 బ్రెజిల్ లోని రియో డి జనీరోలో పర్యావరణం, అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన సమావేశం (UNCED) ఎజెండా 21లో ఈ దినోత్సవాన్ని మొదట ప్రతిపాదించారు. తొలి ప్రపంచ నీటి దినోత్సవం 1993లో జరిగింది. ప్రపంచ జల దినోత్సవం 2010లో కెన్యాలో జరిగిన ప్రపంచ జల దినోత్సవ వేడుకలు జరుపుకొనేవారు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, సంస్థలు, అన్ని యు.ఎన్. సభ్యత్వ రాష్ట్రాలతో సహా జరుపుకొనే రోజు ఆ రోజు ఇతి వృత్తంగా పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెడుతుంది. ఇది సస్టైనబుల్ డెవలప్మెంట్ లోని ఆరవ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐరాస ప్రపంచ నీటి అభివృద్ధి నివేదిక (WWDR) విడుదల అవుతుంది. యుఎన్‌వాటర్ ప్రపంచ జల దినోత్సవానికి కన్వీనరు. ప్రతి సంవత్సరం, ఆ రోజునటి థీమ్‌గురించి దానిపట్ల ఆసక్తి ఉన్న ఐరాస సంస్థలతో సంప్రదిస్తుంది. 2020 యొక్క థీమ్ "నీరు, వాతావరణ మార్పు". ఈ రెండు సమస్యల మధ్య విడదీయరాని అనుసంధానం ఎలా ఉందో పరిశీలిస్తుంది కోవిడ్ మహమ్మారి కారణంగా, 2020 ప్రచారంలో చేతులు కడుక్కోవడం గురించి, పరిశుభ్రత గురించి సందేశాలను ఇచ్చి ప్రోత్సహించింది. ప్రచారానికి మద్దతు ఇస్తూ సురక్షితంగా ఉండటానికి మార్గదర్శకత్వం ఇచ్చింది. 2019 నాటి థీమ్ "ఎవరినీ వెనకబడ నివ్వం"2014 నుండి 2018 సంవత్సరాలకు ఇతివృత్తాలు "నీరు, శక్తి" నీరు, సుస్థిర అభివృద్ధి" "నీరు, ఉద్యోగాలు", నీటిని ఎందుకు వృథా చేస్తారు?", నీటొ కోసం ప్రకృతి ప్రపంచ జల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలతో జరుపుకుంటారు. ఇవి నాటకం గాని, మ్యూజికల్, లేదా ప్రకృతిలో లాబీయింగ్ గానీ కావచ్చు. ఆ రోజున నీటి ప్రాజెక్టుల కోసం డబ్బును సేకరించే ప్రచారాలను కూడా చేపట్టవచ్చు. మార్చి 22న ప్రపంచమంతా ప్రపంచ నీటి దినోత్సవం దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నీటిని సంరక్షించడం ప్రాముఖ్యత గురించి సమాజములో అవగాహనను పెంచడానికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో ఈ రోజుగా ప్రకటించింది. 1992 సంవత్సరంలో రియో డి జనీరోలో జరిగిన " యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ " షెడ్యూల్ 21 లో మొదటిసారిగా దీనిని అధికారికంగా ప్రతిపాదన చేయడం జరిగింది. సామాజిక ఆర్థిక వృద్ధి ఎక్కువగా నీటిపైనే ఆధారపడి ఉంటుంది. త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు చాలా అవసరం, పోషకాహారం, గాలి, మానవ జాతికి ప్రాథమిక జీవనోపాధిని అందిస్తుంది, ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యం. మంచినీటి విషయానికి వస్తే, గ్రహం మొత్తం వైశాల్యంలో కొద్ది భాగం మాత్రమే మానవ ఉపయోగానికి అనుకూలంగా ఉంటుంది అత్యంత విలువైన వనరులలో నీరు ఒకటి. బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన నీటి అందుబాటును ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటారు. ప్రతిరోజూ, ప్రజలు తాగు, వ్యవసాయం, పరిశ్రమలు, వినోదం, పరిశుభ్రత, పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ కోసం నీటిని ఉపయోగిస్తారు. నీటి వనరులు అమూల్యమైనవి, పరిమితమైనవి. అధిక ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పిడులు, ఇతర సహజ, మానవ నిర్మిత ఒత్తిళ్లు మన నీటి పరిమాణం, నాణ్యతను ప్రభావితం చేస్తాయి. సురక్షితమైన నీరు, తగినంత పారిశుధ్యం, పరిశుభ్రత వనరులకు ప్రపంచములో వచ్చే వివిధరకాల అంటువ్యాధుల నుండి కాపాడుకోవడం వల్ల ప్రజలలో అనారోగ్యం, మరణాన్ని తగ్గిస్తుంది. మెరుగైన ఆరోగ్యం, పేదరిక తగ్గింపు, సామాజికఆర్థిక అభివృద్ధికి దారితీస్తుంది. కోవిడ్ 19 మహమ్మారి సురక్షితమైన నీటికి సార్వత్రిక ప్రాప్యత తక్షణ అవసరాన్ని ప్రపంచ ప్రజలకు మరింత తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా, 3 2 బిలియన్ల మందికి సురక్షితమైన తాగునీరు లేదు, 3.6 బిలియన్ల మందికి సురక్షితమైన పారిశుద్ధ్య సేవలు లేవు, 2.3 బిలియన్ల మందికి ఇంట్లో సబ్బు, నీటితో చేతులు కడుక్కునే సదుపాయం అందుబాటులో లేదు. టైఫాయిడ్ జ్వరం, కలరా వంటి అనేక డయేరియా వ్యాధులు రావడానికి కలుషిత నీటి పారిశుధ్యం ద్వారా వ్యాపిస్తాయి. యునైటెడ్ స్టేట్స్లో తక్కువగా ఉన్నప్పటికీ, టైఫాయిడ్, కలరా వ్యాప్తి ఇతర దేశాలలో సంభవిస్తూనే ఉంది. ఈ వ్యాధులు కలిసి లక్షలాది మందిని అనారోగ్యానికి చేయటం, ఫలితంగా ప్రతి సంవత్సరం 257,400 మంది మరణిస్తున్నారని అంచనా. అతిసార వ్యాధులను నివారించడానికి నీటి వనరులను రక్షించడం, మానవ వ్యర్థాల నీరు, పర్యావరణం నుండి దూరంగా ఉంచడానికి నూతన వ్యవస్థలను అభివృద్ధి చేయడం, నిర్వహించడం అత్యవసరం. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి ముఖ్యమైన చర్యలలో ఒకటి. అనేక ఇతర డయేరియా వ్యాధులకు ముఖ్యమైన చికిత్స అయిన నోటి రీహైడ్రేషన్ థెరపీ (ఒఆర్టి) లో సురక్షితమైన నీరు కూడా రాబోయే రోజుల్లో నీటి కోసం యుద్ధాలు జరుగ వచ్చు చాలా దేశాలలో నీటి నిల్వలు లేవు అధిక ధరకు నీళ్లను కొనుక్కుని తాగే పరిస్థితి వచ్చింది మన దేశం లో నీటి కొరత ఉంది నీటిని పొదుపుగా వాడు కుందాం నీటి నిల్వలు వృధా కానివ్వ కుండా జాగ్రత్తలు తీసుకుందాం నీటి పొదుపు మీద అవగాహన కల్గిద్దాం ప్రతీ ఇంటికి నీటి గుంత ఉండేలా ప్రచారం చేద్దాం చెరువులు కుంటల్లో పూడిక తీత చేపట్టి నీటి సామర్థ్యము పెంచుదాం పాఠశాల ల విద్యార్థుల చేత ర్యాలీలు తీయించి కర పత్రాలు పంచి నీటి ఉపయోగము తెలుపుదాం నీటిని కాపాడండి ప్రాణాలను కాపాడండి నీటిని వృధా చేయకండి ఇది పరిమిత వనరు రేపటి భవిష్యత్తు కోసం ఈ రోజే నీటిని ఆదా చేయండి

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మార్చి 22న ప్రపంచ జల దినం సందర్భంగా**
**9848445134**

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం : డిఈఓ



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా వ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాలలో పదివేల 387 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించిన మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధా కిషన్ తెలిపారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ మోడల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ పరిశీలించారు. నేటి నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు కొనసాగుతాయి దీనిలో భాగంగా మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యా అధికారి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లావ్యాప్తంగా 10387 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలు మంచిగా రాసి 100% ఉత్తీర్ణత సాధించాలని ఆయన అన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కాబట్టి ఎవరు కూడా పరీక్ష కేంద్రాల వద్దకు రావద్దని తెలిపారు, పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని ఎవరు కూడా మొబైల్ ఫోన్లు వెంట తీసుకు రాకూడదని ఆయన అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధా కిషన్, సుదర్శన మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాళీ ప్రసాదరావు



**చట్టం/పరకాల :** ఆత్మకూరు మండలంలోని చౌల్లపల్లి గ్రామానికి చెందిన మోటె చందర్ రావు మరియు ఒగ్గోనిపల్లి గ్రామానికి చెందిన మద్దూరి మొగిలి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు** గారు పరామర్శించి సంతాపం తెలియజేసి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మండల కార్యదర్శులు పూజారి రవీందర్, రవ్వ శివప్రసాద్, యాద కుమార్, మోరె రాజేశ్వరరావు, రాచర్ల నరేష్, కొక్కరకొండ శ్రీను, కోరే కుమారస్వామి, పిసాల సాంబయ్య, కందకట్ల రమేష్, బోరిగం వీరన్న, మధుకర్ యాదవ్ మరియు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు




**చట్టం / పరకాల :** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో వచ్చే ఏప్రిల్ 6వ తేదీన జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరీ చేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. శుక్రవారం పరకాల డిపోలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కొంగు బంగారంగా కోర్కెలు తీర్చే ఆదర్శ మూర్తుల శ్రీ రామ నవమి నాడు జరిగే కళ్యాణ తలంబ్రాల కోసం భక్తులు ముందుగా బుకింగ్ చేసుకోవాలని కోరారు. పరకాల బస్టాండ్ లోని టి.జి.యస్.ఆర్.టి.సీ లాజిస్టిక్ కౌంటర్ లో బుకింగ్ సౌకర్యం కలదని తెలియజేశారు. ఒక్క తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అందులో ' రెండు ముత్యాలు కూడా ఉంటాయని వెల్లడించారు. వివరాలకు 9154298764, 8801048382 నంబర్లను సంప్రదించాలని కోరారు. స్వామి వారి కళ్యాణం అనంతరం కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలను భక్తుల ఇంటికి చేరవేస్తామని పేర్కొన్నారు.

## గోదావరిఖని 1 టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి




**చట్టం రామగుండం:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని వన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ బాధితుల పక్షాన సమస్య ఉందని సీఐ దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరించకుండా అసభ్యకరమైన పదజాలంతో తిడుతూ, నువ్వు ఎవడు, నువ్వు ఎందుకు వచ్చావు, నీ సమస్యనా, నీకు ఏం అవసరం, సమస్యను పరిష్కరించం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ, అతనిని గింటేయండి అంటూ, నా అసలైన రూపం నీకు తెలువదు అంటూ హెచ్చరిస్తూ, బాధితుల సమస్యలను పరిష్కరించని, ఇష్టానుసారంగా ప్రవర్తించే సీఐ ని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న టిఆర్ఎస్ మహిళా కార్పోరేటర్స్ నాయకుల పై, యువ న్యాయవాది పై దురుసుగా ప్రవర్తించిన ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం చేస్తున్నాడని, బాధితుల సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులే తన లక్ష్యంగా పెట్టుకొని , బాధితుల పక్షాన వెళ్ళిన ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆయన వాపోయారు. బాధితులతో సరిగ్గా మాట్లాడని, మానసిక పరిస్థితి బాగులేని సీఐని సైకాలజిస్ట్ కి చూపించాలని, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఎచ్.ఓ కి సిఐ అనర్హుడాని ఆయన అన్నారు. బాధితుల పక్షాన వెళ్లిన ప్రతి ఒక్కరితో అసభ్యకరమైన పదజాలంతో, దురుసుగా ప్రవర్తిస్తున్న సిఐ పై రామగుండం సిపి, గోదావరిఖని ఏసీపి లు తక్షణమే చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్, సాంగే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులంతా రిజిస్ట్రేషన్ క్రమబద్ధకరణ చేసుకోవాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి ఎంఏ యు డి ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొన్నారు. జిల్లాలు, మున్సిపాలిటీల వారిగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు, ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, యాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిప్లేన్ అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా కమిటీ చైర్మన్ గా ఈగ సంజీవరెడ్డి



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ గా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయినా ఈగ సంజీవరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఒక్క ప్రకటన లో తెలిపారు. ఈగ సంజీవరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ మరియు డిసిప్లేన్ చైర్మన్ ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్యా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, భూమారెడ్డి, ఉపాధ్యక్షులు భక్త వత్సలాము, ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంత్ రావ్, రాజగౌడ్, అబ్దుల్ ఒమార్ మరియు మనోజ్ కుమార్, సురేష్, రమేష్, అబ్బన్న, జావీద్, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా!!



**చట్టం రామగుండం :** బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా అయినది. ఈ మధ్యకాలంలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ స్వీకరించిన సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు, బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను ఆకాశానికి ఎత్తి మరీ ప్రశంసించారు. కరోనా కష్టకాలంలో ఇంటి సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్ప సేవకు తార్కానమని కొనియాడారు. రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మేఘా వైద్య శిబిరం



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ వి ఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కొండాపూర్ గ్రామంలో పాత గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరమును కృష్ణమూర్తి ప్రారంభిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్ క్రాస్ సంస్థ రక్తదాన శిబిరములు, ఆరోగ్య శిబిరంలను, నిర్వహిస్తూ పేదలకు సేవలు అందిస్తున్నాయని, రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, వి.ఎస్.టి.సంస్థ ఏ.ఎస్.ఎం గోపి కృష్ణ, మెదక్ జిల్లారెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జీ. శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, సభ్యులు శ్రీనివాస్, వి. సతీష్ రావు, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది, మనోహరాబాద్ మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల్ నర్సయ్య, డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది, కొండాపూర్ విలేజ్ సెక్రెటరీ కె. సంతోష్, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన



**చట్టం రామగుండం :** రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ సొసైటీ కార్యాలయంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమరపు లావణ్య మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంతో బలమైన ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుంపుల బాలరాజు, బీజేపీ నాయకులు అమరేందర్ రామన్న, మాడల్ అదెక్షిలు నవీన్, రాజలిగు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## భూమిలేని నిరుపేదలంటే ఇంత చులకనా!

- **ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికీ నిధులు పెంచాలి**
- **తాటిపాముల వెంకట్రాములు**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ12 వేలు ఇస్తామన్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించక కూలీలను చులకనగా చూడడం ఏంటని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రశ్నించారు. ఈ పథకానికి కేవలం రూ. 600 కోట్లు మాత్రమే కేటాయిస్తే లక్షలాదిగా ఉన్న భూమి లేని వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికులకు ఏ మూలకు సరిపోతాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కూడా తక్కువ నిధులు కేటాయించారని ఇలాగై తే సంవత్సరంలో 150 రోజులు పని కలిగించి రోజుకు 400 రూపాయలు కూలీ ఎలా ఇస్తారన్నారు. సామాజిక పింఛన్లకు 14, 850 కోట్లు మాత్రమే కేటాయిస్తే అవి ఇప్పుడు పెన్షన్ వస్తున్న వారికే సరిపోతాయని, కొత్తగా పెన్షన్ల కోసం లక్షలాదిమంది దరఖాస్తులు పెట్టుకున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, 57 సంవత్సరాలు దాటిన వారు కూడా దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరాల తరబడి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని వారికి ఎప్పుడు మంజూరు చేస్తారన్నారు. ఆసరా పెన్షన్ 4 వేలకు, వికలాంగులకు 6000 కు, మహిళలకు 2500 ఇస్తామన్న ఎన్నికల హామీకి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలవారు ఎంతో నమ్మకంతో ఓట్లువేసి అధికారాన్ని అప్పగిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేస్తే ప్రజలు సహించరన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేటాయింపులు కూడా తగినంతలేవన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలపై పునరాలోచన చేసి నిధులను పెంచి అర్హులందరికి అందించేవిధంగా చర్యలు చేపట్టాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు భార్య ధర్నా



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త కావాలని న్యాయం జరగాలని పెళ్లి చేసుకున్న భర్త ఇంటి ముందు భార్య పోరాటం చేసిన సంఘటన లింగంపేట మండలంలోని కోమటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది, బాధితురాలు వివరాలు ఇలా ఉన్నాయి. లింగంపేట్ మండలంలోని కొమాట్ పల్లి గ్రామని చెందిన నెల్లూరి భాగ్య మాదిగ ఇదే గ్రామానికి చెందిన చిటురి రాకేష్ ముదిరాజ్ కులం చెందిన రాకేష్ ను ఇద్దరం కలిసి 4 సంవత్సరాల కాలం గా ప్రేమించుకున్నాం ఆమె వెల్లడించారు 8 డిసెంబర్ 2023 సంవత్సరం లో యాదగిరి గుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నాము చేసుకున్నామన్నారు దీంతో మా తండ్రి కూతురు తప్పిపోయిందని లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జనవరి 18 పోలీస్ స్టేషన్ లింగంపేట్ వచ్చి మేము ప్రేమ వివాహం చేసున్నము అని మా కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాము. పోలీస్ స్టేషన్ లో కలిసి మెలసి ఉంటాము నా బాధ్యత అంతా నాదే అని నా భర్త రాకేష్ లెటర్ రాసి పోలీస్ స్టేషన్ లో ఇవ్వడం జరిగిందన్నారు. అప్పుడు తను అరునెలల గర్భంతో ఉన్నానని ఈ విషయం తెలుసున్న మా నాన్న పోలీస్ స్టేషన్కు వచ్చి మంచిగా ఉండండి అని చెప్పి వెళ్ళిపోయారు. ఇద్దరం కలిసి హైదరాబాదులో జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ఒకరోజు నడుమ నొప్పిగా ఉంది అని భర్తకు వివరించగా నాభర్త నాకు ట్యాబ్లెట్ ఇచ్చాడన్నారు. నాకు తెలియక ట్యాబ్లెట్లు వేసుకోవడం జరిగిందని నాకు ఎనిమిది నెలల కడుపుతో ఉన్నా తనను ఫిబ్రవరి 21 కడుపు నొప్పిగా ఉంది అంటే ఫిబ్రవరి 25 రోజు రాత్రి 8:30 కి నీలాపూర్ హాస్పిటల్ హైదారాబాద్ తీసుకువెళ్ళాడు అప్పటికి డాక్టర్ చూసి నా 8 నెలల పాప గర్భంలో చనిపోవడం జరిగింది చెప్పారని అన్నారు. పాప చనిపోవడానికి తన భర్త రాకేష్ ప్రధాన కారణం హాస్పటిల్ నుండి జగదీరు గుట్టలోని మా రూం కు రావడం జరిగిందన్నారు అప్పటినుండి వేధింపులకు గురిచేస్తూ నువ్వు నాకు అవసరం లేదు నువ్వు కులం తక్కువ నా కులం కాదు నువ్వు ఎస్సీ నేను ముదిరాజ్ కులం అని అన్ని చాలా మానసికంగా ఇబ్బందులకు గురి చేశాడని నన్ను ఇంటికి వెలిద్దము అని చెప్పి తీసుక వచ్చి లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నన్ను వదిలేసి చెప్పకుండా పారిపోయాడన్నారు. గ్రామంలో ఉన్న భర్త వల ఇంటికి వెళ్ళగానే నన్ను చూసి తలం వేసుకొని కుటుంబ సభ్యులు పారిపోయారని ఆమె అన్నారు. నాకు న్యాయం జరిగే వలకు నా భర్త ఇంటి ముందు కూర్చొని ఉంటాను నా భర్త ఇంటి ముందు నుండి కదిలే ప్రసక్తే లేదని నాకు న్యాయం జరిగే వరకు దయచేసి నాకు తగిన న్యాయం చేయగలరని ఆమె చేయాలని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త అవసరమని భర్త వచ్చి తనను తీసుకునే వరకు ఇక్కడే ఉంటానని ఆమె, అలాగే కుటుంబ సభ్యులు చెప్పారు.

